# కంఠస్థ పద్య పఠన పోటీలు
# మాస్టర్ సి.వి.వి. గురుపూజా మహోత్సవములు, జనవరి, 2025, గుంటూరు

### గుంటూరు శ్రీరామనామ క్షేత్రములో జరుగు గురుపూజలలో భాగంగా - జనవరి 11, 2025 మధ్యాహ్నం 2.30 ని॥ల నుండి 4 గం॥ల వరకు గురుపూజాస్థలిలో

కంఠస్థ పద్య పఠన పోటీలు జరుపబడును. పోటీలలో పాల్గొనగోరు వారిని ఈ క్రింది విధముగా వర్గీకరణము చేయడమైనది :

**1)** ఎల్.కె.జి, యు.కె.జి, 1వ తరగతి బాలబాలికలు
**2)** 2, 3, 4 తరగతుల బాలబాలికలు
**3)** 5, 6, 7 తరగతుల బాలబాలికలు
**4)** 8, 9, 10 తరగతుల బాలబాలికలు
**5)** 16 సంవత్సరములు మరియు ఆపైన వయస్సు గలవారు.

ఎల్.కె.జి, యు.కె.జి, 1వ తరగతులకు చెందిన బాలబాలికలకు **మాస్టర్ ఇ.కె.గారు** అనుగ్రహించిన **"భారతీయ బాలశిక్ష"** లోని పాట కేటాయించబడినది.

2, 3, 4వ తరగతులకు చెందిన బాలబాలికలకు **మాస్టర్ ఇ.కె.గారు** అనుగ్రహించిన **"పీయూషలహరి"** లోని పద్యములు కేటాయించబడినవి.

5, 6, 7వ తరగతులకు చెందిన బాలబాలికలకు **మాస్టర్ ఇ.కె.గారు** ప్రసాదించిన **"అర్పణ"** లోని పద్యములు కేటాయించబడినవి.

8, 9, 10వ తరగతులకు చెందిన బాలబాలికలకు **బమ్మెర పోతానామాత్యులు** రచించిన **"భాగవతము"** నుండి పద్యములు కేటాయించబడినవి.

16 సంవత్సరములు మరియు ఆపై వయస్సు గలవారికి **మాస్టర్ ఇ.కె.గారు** ప్రసాదించిన **"స్తుతి సౌరభము"** లోని శ్లోకములు కేటాయించబడినవి.

**"భారతీయ బాలశిక్ష"** ,**"పీయూషలహరి"**, **"అర్పణ"**, **"భాగవతము"**, **"స్తుతి సౌరభము"** లలోని ఏయే పద్యములు, పాటలు మరియు శ్లోకములు కేటాయింపబడినవో అవి **మాస్టర్ యాప్** మరియు వివిధ కేంద్రముల **వాట్సప్ గ్రూప్**ల ద్వారా తెలియజేయబడినవి. అందు కేటాయించిన పద్యములు, పాటలు మరియు శ్లోకములు మాత్రమే పోటీలో చెప్పవలసి ఉంటుంది.

**పద్యములు మరియు శ్లోకములు స్పష్టముగా, భావయుక్తముగా చెప్పవలసి ఉంటుంది. ఆసక్తి గలవారు తమ పేర్లను గురుపూజా రిసెప్షన్ కౌంటర్‌లో జనవరి 11వ తారీకున మధ్యాహ్నం 2 గం॥లలోపు నమోదు చేసుకోగలరు.**

॥వాసుదేవ॥

# యల్.కె.జి, యు.కె.జి మరియు 1వ తరగతి -పాట

## భారతీయ బాలశిక్ష-3, 1వ పాఠము

తూర్పున సూర్యుడు చూడండి
వేళకు నిద్దుర లేస్తాడు
ఎఱ్ఱని పచ్చని వెలుగులతో
లోకాలన్నీ వెలిగిస్తాడు
ఏ రోజూ తన వేళ తప్పడు
ఎవరికోసమూ నిలబడి ఉండడు
పనులకు వేళలు కల్పిస్తాడు
సూర్యుని బట్టి భూమి తిరుగును
ఎండా వానా శీతాకాలం
సూర్యుడే మనకు కలిగిస్తాడు
ఋతువులనన్నీ సృష్టిస్తాడు
పూలూ పళ్ళూ పుట్టిస్తాడు
జీవులందరిని సృష్టిస్తాడు
సూర్యుని కదలిక ననుసరించుతూ
మన గడియారము గంటలు కొట్టును
సూర్యునిలాగా పిల్లల్లారా
నేర్చుకోండి మీ మీ చదువులు

000

# 2, 3, 4వ తరగతులు

## పీయూష లహరి

### శంకరాత్మ

పుట్టితిని నేను కేరళ భూమియందు
పుట్టి యద్వైతమును నేర్పి పోతి నం(డు
పుట్టనేలేదు కేరళ భూమియందు
పుట్టి యద్వైతమును నేర్పి పోవలేదు.

మొసలి యొక్కటి నా బాల్యమునను నన్ను
బట్టి నదిలోని కీడ్చెనన్ వాదు కలదు
మొసలి యెన్నఁడు నన్నుగా ముట్టబోదు
పట్టుటయె లేదు నా పైని వాదు లేదు.

పొసగి నిర్లిప్తతకు నేను పూనితి నని
యమ్మచే నాజ్ఞ పొందితి నం(డు కాని
పొసగి నిర్లిప్తతకు నేను పూనలేదు
అమ్మచే నాజ్ఞ పొందితి ననుట లేదు.

జ్ఞాన మార్గము బోధించి ఘనత చెంది
ఆత్మ నెఱుఁగుట నేర్పితి నం(డు మీరు
జ్ఞానమార్గము బోధింపఁగాను లేదు
ఆత్మ నెఱుఁగుట నేర్పుట యనుట లేదు.

పుట్టుటొక భూమియందును, మొసలి పట్ట
గలుగుటయుఁదల్లి యాజ్ఞయు, జ్ఞాన మార్గ
మరయ బోవుట, "సోహమ్ము" కఱపిచనుట
నాకు లేవను మాటయే నాకుఁ దెలియు.

**000**

# 5, 6, 7వ తరగతులు

## అర్పణ

ఆంధ్రి

శబ్దశాసనుఁడు భాషా బాలికకుఁ దొల్లి
కులుకువల్కుల నేర్పుకొనెడివేళ
తిక్కనార్యుఁడు మన తెల్గునవోఢకు
పట్టుపుట్టంబుల గట్టువేళ
శ్రీనాథుఁడామెను శృంగారవతిఁజేసి
చిరునవ్వులొలికింపఁజేయువేళ
పోతనామాత్యుదు నీతుల గఱపించి
శ్రీరామచంద్రునిఁజేర్చువేళ
ఆంధ్రభోజుఁడు కృష్ణరాయలు ముదమున
దిగ్గజంబుల పైని నెత్తించువేళ
ఘనతకెక్కిన తెనుఁగుమానినికి నాదు
హృదయపూర్వకపూజ లర్పించుకొందు.

**భరతమాత**

ఛత్రపతి శివాజి స్థాపించిపోయిన
మేటిరాజ్యం బస్తమించునాడు
రణరంగ సింహమౌ రాణాప్రతాపుదు
స్వాతంత్ర్యరణమందు సమయునాడు
విఖ్యాత విస్తీర్ణ విద్యానగర రాజ్య
మహిమముల్ భువిలోన మడియునాడు
దేశభక్తులు కాకతీయయోధుల బాహు
బల మంతరించుచు వగచునాడు
ఆరిపోవగలేదహో భారతీయ
సుతుల శౌర్యంబు! ఇపుడును శూరతతులు
కలరు సిద్ధంబుగా నీకుఁ గలపిమెలసి
బంధమోచన సేయంగ భరతమాత!

**000**

# 8, 9, 10వ తరగతులు

## భాగవత పద్యాలు

శ్రీకైవల్యపదంబుఁజేరుటకునై చింతించెదన్ లోక ర
క్షైకారంభకు, భక్తపాలన కళాసంరంభకున్, దానవో
ద్రేకస్తంభకుఁ గేళిలోలవిలసద్దృగ్జాలసంభూత నా
నాకంజాత భవాండకుంభకు, మహానందాంగనా డింభకున్

లలితస్కంధము, కృష్ణమూలము, శుకాలాపాభిరామంబు, మం
జులతాశోభితమున్, సువర్ణ సుమనస్సుజ్ఞేయమున్, సుందరో
జ్జ్వల వృత్తంబు, మహాఫలంబు, విమలవ్యాసాలవాలంబునై
వెలయున్ భాగవతాఖ్య కల్పతరు వుర్విన్ సద్ద్విజ్రశ్రేయమై.

షష్ఠ్యంతములు :

ఉ. హారికి, నందగోకులవిహారికిఁ జక్రసమీరదైత్య సం
హారికి, భక్తదుఃఖపరిహారికి, గోపనితంబినీ మనో
హారికి, దుష్టసంపదపహారికి, ఘోషకుటీపయోఘృతా
హారికి, బాలకగ్రహమహాసురదుర్వనితా ప్రహారికిన్.

ఉ. శీలికి, నీతిశాలికి, వశీకృతశూలికి, బాణహస్త ని
ర్మూలికి, ఘోరనీరదవిముక్తశిలాహత గోపగోపికా
పాలికి, వర్ణధర్మపరిపాలికి, నర్జునభూజయుగ్మ సం
చాలికి, మాలికిన్, విపులచక్రనిరుద్ధ మరీచిమాలికిన్.

ఉ. క్షంతకుఁ, గాళియోరగవిశాల ఫణావళి నర్తనక్రియా
రంతకు, నుల్లస న్మగధరాజ చతుర్విధ ఘోరవాహినీ
హంతకు, నింద్రనందన నియంతకు, సర్వచరాచరావళీ
మంతకు, నిర్జితేంద్రియ సమంచిత భక్తజనానుగంతకున్.

ఉ. న్యాయికి, భూసురేంద్రమృతనందనదాయికి, రుక్మిణీ మన
స్థాయికి, భూతసమ్మదవిధాయికి, సాధుజనానురాగ సం
ధాయికిఁ బీతవస్త్రపరిధాయికిఁ బద్మభవాండభాండ ని
ర్మాయికి, గోపికానివహమందిరయాయికి, శేషశాయికిన్.

000

# 16 సం॥రాలు ఆపైన అందరూ

## స్తుతి సౌరభము

శ్లో॥1. జయతు మధుర లీలాజాల కారుణ్యశీలా
శ్రుతిశిఖర విశాలా సృష్టి కల్లోలమాలా।
ఫణిపతినగలోలా రమ్య శోణప్రవాళా
భవజని పరిపాలా కాపికారుణ్యహేలా॥

శ్లో॥2. స్మరణభరణశీలా, యోగిహృన్మధ్యమాలా
ఫణిపగిరిపయోద స్నిగ్ధపీయూషలీలా।
మధుర మధుర వర్షిత్కర్షహారార్ద్రశీలా
సపదివిపది భక్తాన్ ముక్తబాధాన్కరోతు ॥

శ్లో॥3. పదపద పరివర్షీ! హర్షపీయూషవర్షీ
భవభయపరిధర్షీ! దైత్యగర్వాంధకర్షీ ।
అఘగణశతమర్షీ! భక్తిమార్గైకహర్షీ!
భవతుసుజన హర్షిత్కర్ష కృద్వేంకటాద్రిః ॥

శ్లో॥4. నిగమశిఖర సీమాకల్పవల్లీ దళాగ్రమ్
అమరపుర పురంధ్రీభ్రూల సత్కుంకుమాగ్రమ్ ।
దితిజరుధిర ధారాఖడ్గధారా మహోగ్రమ్
భజత తతవిభూత్యై వేంకటాంఘ్రేర్వరాగ్రమ్ ॥

శ్లో॥5. దురిత శతనిపాతం, జ్ఞానవర్షాంబుపాతమ్
నిగమతటిదుపేతం, శేషకుకీలజాతమ్ ।
భవతు భవపయోరు గ్రీష్మసంతాపహారమ్
హృదయకుహరశీతస్వచ్ఛపీయూషసారమ్ ॥

000